క్లుప్తంగా

కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ: కొడమంచిలి చింతలతోటలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. మాజీ మంత్రివర్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చింతలతోట గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి గుడి నిర్మించుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, పార్టీ నాయకులు బొక్కా రామకృష్ణ, బొక్కా మల్లేశ్వరరావు, పుచ్చకాయల నాగార్జున, దివ్వి రాంబాబు, బోడపాటి సూరిబాబు, పోలిశెట్టి వనమారాజు, సాక సురేష్, శిలాబోయిన నాగేంద్ర పాల్గొన్నారు.

మళ్లీ సంక్షేమ పాలన రావాలి



యర్రంశెట్టివారిపాలెంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ నరసాపురం నియోజకవర్గ నాయకులు కడలి రాంబాబు, గంగిరెడ్ల కిరణ్ తదితరులు పిలుపునిచ్చారు. బుధవారం నరసాపురం మండలంలోని యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మేడిదివారి మెరకలో ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. తిరుమాని రామకృష్ణంరాజు, కృష్ణ, రావూరి రాజారాం, బాబూరావు, కూనపరెడ్డి సూర్యనారాయణ, రాట్నాల నరేష్, కుమార్, చామకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్షీరారామలింగేశ్వరుని సేవలో...



క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఒడ్లు వలుస్తున్న మహిళలు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 18 నుంచి ప్రారంభం కానున్నాయి. స్వామివారి కల్యాణం నిమిత్తం ఉపయోగించే తలంబ్రాల బియ్యం కోసం ఒడ్లు చేతితో ఒలిపిస్తున్నారు. ఇలా స్వామివారి తలంబ్రాల నిమిత్తం ఒడ్లు ఒలిపించడం ఇదే మొదటి సారని ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తెలిపారు. దాండియా గ్రూపు మహిళలు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఒడ్లు వలుస్తున్నారు. 50 కేజీల ఒడ్లు వలిపిస్తున్నారు. అలాగే స్వామివారిని పెండ్లికొడుకుగా అలంకరించేందుకు ఉపయోగించే పసుపు కుంకుమలు కూడా నేరుగా ఆలయంలోనే తయారు చేయిస్తున్నామని తెలిపారు. ఒడ్లు వలుస్తున్న మహిళలకు భోజనాలు, తాగునీరు వంటి ఏర్పాట్లను ఆలయ కమిటీ కల్పించింది.

రామాలయం పునర్నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు



టీటీడీ సభ్యులు మేకా శేషుబాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్న వెంకటాపురం గ్రామ పెద్దలు

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెంకటాపురంలో శ్రీరామాలయం పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబుని రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయించారు. దీంతో బుధవారం పూలపల్లిలో ఆయన స్వగృహంలో వెంకటాపురం గ్రామపెద్దలు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు, రామాలయాలు పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ పెద్దలు పెన్మెత్స వివేక్ వర్మ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పరసా సూరిబాబు, మాజీ సర్పంచ్ పరసా పెద్దిరావు, పరసా వెంకటేషులు, అంగర రమేష్, కట్టా నాగేశ్వరరావు, వీరమల్లు వెంకటేషులు, ఉడత సురేష్ తదితరులు శేషుబాబుని అభినందించిన వారిలో ఉన్నారు.

● ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని అభ్యర్థిస్తూ...



మీ కష్టం నాకు తెలుసంటూ.. ఇస్త్రీ చేస్తున్న గుడాల గోపి

పెనుగొండ: పెనుమంచిలిలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పోడూరు: వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి బుధవారం వేడంగిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



పెనుమంచిలిలో వృద్ధుడికి పుష్పాభిషేకం చేసిన శ్రీరంగనాథరాజు



వేడంగిపాలెంలో ఆడపడుచుకు మాట ఇస్తున్న గుడాల గోపి



పెనుమంచిలిలో శ్రీరంగనాథరాజు విస్తృత ప్రచారం



మళ్లీ జగనన్న ప్రభుత్వాన్నే గెలిపించాలని కోరుతున్న గుడాల గోపి

మహిళా సాధికారత జగన్‌తోనే సాధ్యం

- వైఎస్సార్ సీపీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు
- మొగల్తూరు మండలంలో ఎన్నికల ప్రచారం



మొగల్తూరు కడలివారిపాలెంలో పర్యటిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



సత్రవుపాలెంలో వెంద్ర వెంకటస్వామితో కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న కృష్ణంరాజు

మొగల్తూరు: మహిళా సాధికారత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాత్రమే సాధ్యమని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మొగల్తూరు గ్రామంలోని కడలివారిపాలెం, సత్రవుపాలెం, అగ్రహారం తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలోని కడలివారిపాలెం చేరుకున్న ప్రసాదరాజు ఆప్రాంతంలోని రామాలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ఆ కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించే బ్రోచర్‌లు అందించి ఓట్లు అభ్యర్థించారు. కుల, మత, రాజకీయ వర్గాల భేదం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగనమోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈసందర్భంగా సత్రవుపాలెంకు చెందిన మహిళ తనకు సున్నా వడ్డీ రాలేదంటూ చెప్పగా తన వద్ద ఉన్న బ్రోచర్‌ల నుంచి ఆమె పేరు తెలుసుకుని సున్నా వడీ లబ్ధి ఎలా వర్తిస్తుందో వివరించే ప్రయత్రం చేయడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేసింది. రాబోయే ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రసాదరాజు అభ్యర్థించారు.

ఆకట్టుకుంటున్న కృష్ణంరాజు ప్రచారం

ముదునూరి ప్రసాదరాజు తనయుడు కృష్ణంరాజు ప్రచారం పలువురిని ఆకట్టుకుంది. తండ్రితో సమానంగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థించే తీరును చూసి పలువురు ప్రశంసిస్తున్నారు. అవ్వ, తాత, అన్న, అమ్మ అంటూ కృష్ణంరాజు ప్రతి ఒక్కరితో మమేకమవ్వడం ఎన్నికల ప్రచారంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడవల మేరీ, మున్సిపల్ చైర్మన్ బర్రి వెంకటరమణ, నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వేండ్ర వెంకటస్వామి, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే భుజంగరావు, కర్రి ఏసుబాబు, గుబ్బల నారాయణమూర్తి, దూసనపూడి దొరబాబు, సంకు రాము, పడవల సత్యనారాయణ, వేగి బాబీ, తన్నీడి గిరి, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, కుక్కల కృష్ణమోహన్, బర్రి వెంకన్న, దొంగ నాగముని, జక్కంశెట్టి ఏడుకోండలు, కవురు సుబ్రహ్మణ్యం, కోడెళ్ళ వెంకట్రావు, మోకా శ్రీను, కొల్లాబత్తుల రవికుమార్, చిక్కాల వాసు, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు మొగల్తూరులో ఎన్నికల ప్రచారం

మొగల్తూరు: మొగల్తూరు గ్రామంలో రెండోరోజు గురువారం ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కల కృష్ణ మోహన్ బుధవారం విలేకరులకు తెలిపారు. మొగల్తూరు గ్రామంలోని నెంబర్ 1 పాఠశాల నుంచి ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని, ప్రజాప్రతినిదులు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

పది పరీక్షలకు 30 మంది గైర్హాజరు

మొగల్తూరు: పదో తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షకు మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాల ద్వారా 780 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో శామ్యూల్ జాన్ తెలిపారు. ఈ పరీక్షకు 30 విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

నేడు ఉల్లంపర్రులో ప్రచారం

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రులో గురువారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొనాలని ఆయన కోరారు.

పన్ను వసూళ్లకు రూ.82.61 లక్షలకు వేలం

నరసాపురం: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీలో డైలీ మార్కెట్‌లో పన్ను వసూళ్లకు హక్కులు కల్పించేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. రూ.82.61 లక్షలకు రమణపూడి వెంకట నాగేశ్వరప్రసాద్ హెచ్చుపాటతో హక్కులు దక్కించుకున్నట్టు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. ఏప్రిల్ 1వతేదీ నుంచి కొత్త పాటదారుడుకి హక్కులు దక్కుతాయని కమిషనర్ చెప్పారు.

విద్వేషాలు రెచ్చగొడుతున్న టీడీపీ నేతలు

- మండిపడ్డ మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు
- అంబేడ్కర్ ఫ్లెక్సీని చించివేసి ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆవేదన



పెనుమంచిలిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో ప్రజల మధ్య టీడీపీ నాయకులు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విరుచుకుపడ్డారు. పెనుమంచిలి శివారున అంబేడ్కర్ ఫ్లెక్సీని చింపివేసి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడంపై బుధవారం ఆయన తీవ్రంగా ఖండించారు. పెనుమంచిలిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. పెనుమంచిలిలో ప్రచారం ఉన్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కల్పించాలని కుట్రలు పన్నారని ఆరోపించారు. ఆరు నెలలుగా నియోజకవర్గంలో ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వీటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇటీవల అమాయక బాలురు ఇబ్బంది పడడానికి టీడీపీ నాయకులే కారకులన్నారు. నియోజకవర్గంలో చిచ్చు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గణేషుల శేషవేణి సుబ్బారావు, ఉప సర్పంచ్ గంటి వెంకట మహాలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు గంటి బాబూరావు, చిట్టూరి దుర్గ నాయకులు జామి సత్యనారాయణ, ఉందుర్తి చిరంజీవి, తణుకుల బేంజి మాన్, నిమ్మకాయల గంగరాజు, ప్రభా వెంకట రామారావు, గణేషుల పెద్దిరాజులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లు ప్రారంభం



మొగల్తూరులో చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మవారి ఘటాలకు ఊరేగింపు

మొగల్తూరు: మొగల్తూరులోని కుక్కలవారితోటలో వేంచేసియున్న చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఏటా ఉగాది పండుగకు 15 రోజుల ముందుగా అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించి కాలువలో స్నానం చేయించి తిరిగి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని పూరిపాకలో ఉంచుతారు. ఉగాది రోజున అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగానే బుధవారం అమ్మవారి ఘటాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.

అడవిపాలెంలో ఉగాది ఉత్సవాలు ప్రారంభం



కనకదుర్గమ్మను పుట్టింటికి తీసుకెళుతున్న ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు

యలమంచిలి: అడవిపాలెంలో గ్రామ దేవత కనకదుర్గమ్మ జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. వంశపారంపర్య ధర్మకర్తలు అడబాల రాజేష్-విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి తొలి పానకం కావిడి, సారె కింద పసుపు, కుంకుమ, చీర, గాజులు, పుష్పాలు, కొబ్బరి కాయలు సమర్పించి మంగళ వాయిద్యాలతో అమ్మవారిని గ్రామోత్సవంగా పుట్టింటికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పుట్టింటి వంశపారంపర్య ధర్మకర్తలు కొప్పర్తి పెదకాపు, పొట్టుపోతు నాగ లక్ష్మణ శ్రీనివాసరావు, అడబాల రాజేష్‌లకు మెట్టింటి వంశపారంపర్య ధర్మకర్తలు బొలిశెట్టి రావులియ్య, పితాని శ్రీనివాసరావు అమ్మవారి చిత్ర పటాలను అందజేశారు. నేటి నుంచి అమ్మవారి వెండి ఘటాలకు రోజు విడిచి రోజు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 8న గ్రామానికి పడమర వైపున, 9వ తేదీన గ్రామానికి తూర్పు వైపున జాతర నిర్వహించి 10వ తేదీన ఊయల సేవతో అమ్మవారిని ఆలయ ప్రవేశం చేయడంతో ఉత్సవాలు ముగుస్తాయని మెట్టినింటి వంశపారంపర్య ధర్మకర్తలు బొలిశెట్టి రావులియ్య, పితాని శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

జగన్ నాయకత్వాన్ని బలపరచాలి



25వ వార్డులో ఇంటింట ప్రచారం చేస్తున్న గుడాల మంగతాయారు



ప్రచారం నిర్వహిస్తున్న గుడాల సాయి బాలాజీ

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సతీమణి మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి తన భర్త గుడాల గోపిని గెలిపించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపిలను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి సీఎం జగన్ అన్నారు. వీరి వెంట వార్డు ఇన్‌చార్జ్ రావి నాగేశ్వరరావు, వార్డు నాయకులు కావలి శ్రీనివాసరావు, ఎ భాస్కరరావు, రొబ్బ వెంకన్న, ముత్యాల ప్రసాద్, బొలిశెట్టి ఉమేష్, పితాని ప్రసాద్, ఊటుకూరి సుధాకర్, దిడ్ల సద్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

వేడంగిపాలెంలో ప్రచారం

పోడూరు: వైఎస్సార్‌సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి తనయుడు సాయి బాలాజీ బుధవారం వేడంగిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను, వృద్ధులను, యువతను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గుడాల గోపిని, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎంవీ రమణారావు

నరసాపురం రూరల్: రానున్న వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడా మంచి నీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదని, దీనికి తగ్గట్టుగా అధికారులు మండల స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో ఎంవీ రమణారావు అన్నారు. బుధవారం నరసాపురం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎండలు అధికంగా ఉంటాయని వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నందున సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. రక్షిత మంచినీటి పథకాలు, తాగునీటి చెరువుల్లో నీటి నిల్వలను గురించి ఆరా తీశారు. అలాగే చెరువుల్లో నీటిని నింపేందుకు అవసరమైన మోటార్ ఇంజన్లను కండీషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. జల్ జీవన్‌మిషన్ నిధులతో ఇంటింటికీ తాగునీరు పనులు పూర్తి అయిన ప్రాంతాల గురించి ఆరా తీశారు. తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు గ్రామాల్లో ఎక్కడా తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఫిడవిట్లకు మార్గదర్శకాలు పాటించాలి



ఆచంటలో రాజకీయ పార్టీల నాయకులతో రిటర్నింగ్ అధికారి సమావేశం

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు అఫిడవిట్లులో మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామినాయుడు అన్నారు. బుధవారం ఆచంటలోని ఎన్నికల అధికారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే తాత్కాలిక కార్యాలయాలకు సంబంధించి మార్గ దర్శకాలు జారీ చేశారు. ఇవి ప్రభుత్వ, ప్రైవేటు ఆక్రమిత స్థలాల్లోనూ, ఆసుపత్రులు, విద్యా సంస్థలు, పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయకూడదన్నారు. పార్టీ అభ్యర్థులు అనుమతులు తీసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించుకోవచ్చునన్నారు. కార్యక్రమాన్ని సర్వలైన్స్ టీం కవర్‌చేసి పుటేజీని అకౌంటింగ్‌కు పంపిస్తారని, అనుమతి దాని కంటే ఎక్కువ ఖర్చు గమనిస్తే షాడో రిజిస్టర్‌లో నమోదు చేస్తారని హెచ్చరించారు. అభ్యర్థుల ఫాం 26 ఫైల్ మార్గ దర్శకాలను వివరించారు. వాటిని తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ ప్రతిష్ఠాపన

పెనుగొండ: పెనుగొండ చిన్నంవారిపాలెంలో కోదండ రామాలయ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు విగ్రహాలకు నవగ్రహ పూజలు, శాంతి, వాస్తు పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి ఉత్సవ విగ్రహాలకు, ప్రతిష్ఠాపన విగ్రహాలకు వేద పండితుల సమక్షంలో చిన్నం గెరటా రెడ్డి, రెడ్డి సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నంరెడ్డి చిన్ని దంపతులు, నల్లిమిల్లి నాగేంద్ర రెడ్డి, వెలగల సతీష్ రెడ్డి, చిన్నం రాజశేఖర రెడ్డి, కిషోర్‌రెడ్డి దంపతులు పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడు తాళాబత్తులకు సత్కారం



రంగస్థల కళాకారుడు తాళాబత్తుల వెంకటేశ్వరరావుని సత్కరిస్తున్న రిటైర్ట్ ప్రొఫెసర్ డా.జీఎస్ ప్రసాదరెడ్డి

పాలకొల్లు అర్బన్: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా పాలకొల్లుకి చెందిన ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, దర్శకులు, ఉపాధ్యాయుడు తాళాబత్తుల వెంకటేశ్వరరావుని సత్కరించారు. బుధవారం రాత్రి విశాఖపట్టణంలోని పౌర గ్రంథాలయ ఆవరణలో కేవీ మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెంకటేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ డా.జీఎస్ ప్రసాదరెడ్డి చేతుల మీదుగా సత్కారం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సంయుక్త కార్యదర్శి ఓలేటి శంకర్, నిర్వహణ కార్యదర్శి వర్రె నాంచారయ్య తదితరులు పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.